ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 02.03.2025 సమయం 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. నూతన పరిష్కారాలు, పరిశోధనలు దేశాభివృద్ధికి దోహదం చేయాలని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు.
2. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం కూలే స్థితికి రావడానికి గత ప్రభుత్వ తప్పిదాలే కారణమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు.
3. భద్రాద్రి కొత్తగూడెంలో తెలంగాణ ప్రభుత్వం చూపిన స్థలం అనువుగా వుంటే అక్కడ మరొక విమానాశ్రయాన్ని నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా వుందని పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు.
4. రాష్ట్రంలోమూడు ఎమ్.ఎల్.సి స్థానాలకు జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు రేపు జరుగుతుంది.

VICE-PRESIDENT

నూతన పరిష్కారాలు, పరిశోధన దేశాభివృద్ధికి దోహదం చేయాలని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కందిలో హైదరాబాద్ ఐఐటిని ఈరోజు సందర్శించిన ఉపరాష్ట్రపతి – అధ్యాపకులు, విద్యార్థులతో సాంకేతిక విద్యారంగంలో ప్రగతి గురించి చర్చించారు. సృజనాత్మకత, పరిశోధనకు సంబంధించిన వివిధ అంశాలపై నిశితంగా చర్చించిన ధన్కడ్... అనేక భాషలు, భిన్నమైన సంస్కృతులతో కూడుకున్న భారత్ చారిత్రాత్మకంగా మేధో సంబంధమైన కార్యకలాపాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిందని అన్నారు. ఐఐటిల శాస్త్రీయ పరిశోధన ఫలితంగా 20 కోట్ల మంది రైతులు తమ బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా ఆర్థిక సహాయం అందుకుంటున్నారని ఆయన చెప్పారు.

(బైట్)

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఐఐటి ఛైర్మన్ బి.వి.మోహన్ రెడ్డి, డైరెక్టర్ బి.ఎస్.మూర్తి, పార్లమెంట్ సభ్యుడు ఎమ్.రఘునందన్ రావు మొదలైనవారు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అంతకుముందు శంషాబాద్ విమానాశ్రయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ – ఉప రాష్ట్రపతికి స్వాగతం పలికారు.

PTC SR

CM

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం కూలే స్థితికి రావడానికి, 8 మంది మృతికి దారితీయడానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుదే బాధ్యతని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. వనపర్తిలో బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన... బి.ఆర్.ఎస్ పాలనలో పాలమూరుకు తీరని ద్రోహం జరిగిందని అన్నారు. బి.ఆర్.ఎస్, బిజెపి నాయకులు తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రజలు దానిని తిప్పికొట్టాలని ఆయన అన్నారు.

రాష్ట్రానికి కేంద్రం నుంచి ప్రాజెక్టులు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి మరోసారి ఆరోపించారు.

(బైట్)

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఎన్నికల ప్రవర్తనా నియమావళి రేపు ముగుస్తుందని, అనంతరం సంక్షేమ పథకాలను మరింత ఉధృతంగా అమలు చేస్తామని తెలిపారు. త్వరలో ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపనలు చేస్తారని ఆయన చెప్పారు. వనపర్తి నియోజకవర్గంలో ఒక్కరోజులోనే 2 వేల 200 కోట్ల రూపాయల విలువ చేసే అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారని ఉప ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, రాజనరసింహ, సీతక్క కూడా ఈ సభలో ప్రసంగించారు. మైనార్టీ ఆర్థిక సంస్థ ద్వారా మహిళలకు కుట్టుమిషన్ లను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పంపిణీ చేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి వనపర్తిలో అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

PTC WNPRTY

UNION MINISTERS

భద్రాద్రి కొత్తగూడెంలో విమానాశ్రయం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం చూపిన స్థలం అనువైనదైతే, అక్కడ కూడా మరొక విమానాశ్రయాన్ని నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా వుందని పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు. హైదరాబాద్ లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డితో కలిసి రామ్మోహన్ నాయుడు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... కేంద్రం ఎక్కడ వీలైతే అక్కడ విమానాశ్రయాలు నిర్మించడానికి సిద్ధంగా వుందని అన్నారు. విమానాశ్రయాల నిర్మాణాల వల్ల ఉపాధి అవకాశాలు, పర్యాటకరంగం, విద్యా, తయారీ రంగాల వంటి వివిధ రంగాలలో పూర్తి స్థాయిలో అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఎన్.డి.ఏ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి

ఉందని, తెలంగాణాలో ఏరోస్పేస్ తయారీ హబ్ ను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తోందని మంత్రి అన్నారు. మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి ఆమోదం ఇవ్వడం తన అదృష్టమని అంటూ... విమానాశ్రయ అభివృద్ధికి అవసరమైన స్థలాన్ని ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

(బైట్ రామ్మోహన్ నాయుడు)

అంతకుముందు కిషన్ రెడ్డి తెలంగాన ప్రజల తరఫున ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. రామప్ప ఆలయానికి విమాన సౌకర్యం కల్పిస్తానని ప్రధానమంత్రి యునెస్కోకి హామీ ఇచ్చిన విషయం ఆయన గుర్తు చేసుకున్నారు.

(బైట్ - కిషన్ రెడ్డి)

ఆర్మూరు శాసనసభ్యుడు పి.రాకేష్ రెడ్డి, పత్రికా సమాచార కార్యాలయం డిప్యూటి డైరెక్టర్ మానస్ కృష్ణకాంత్ ఈ విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. అంతకుముందు మంత్రులు యోజన పత్రిక మార్చి ప్రత్యేక సంచికను విడుదల చేశారు.

MSL

TUNNEL

ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గంలో కార్మికులు చిక్కుకున్నట్లుగా దాఖలాలు లభించిన ప్రదేశంలో మట్టిని తొలగించేందుకు చర్యలు ముమ్మరం చేశారు. మరింతమంది సిబ్బందిని, సామాగ్రిని ఈ పనిలో నియోగించారు. సొరంగం కూలిపోవడంతో దెబ్బతిన్న కన్వేయర్ బెల్ట్ ను రేపటికల్లా మరమ్మత్తు చేస్తారని, అది తిరిగి పని చేస్తే సొరంగం నుంచి శిధిలాలను, మట్టిని తేలికగా తొలగించగలుగుతామని అధికారి ఒకరు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం

ఘటనా స్థలాన్ని సందర్శించి, సహాయ చర్యలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

DESK

COUNTING

రాష్ట్రంలో మూడు ఎమ్.ఎల్.సి స్థానాలకు జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు రేపు చేపడతారు. ఉమ్మడి మెదక్ – నిజామాబాద్ – అదిలాబాద్ – కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంతోపాటు, మెదక్ – నిజామాబాద్ – అదిలాబాద్ – కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి, ఉమ్మడ వరంగల్ – ఖమ్మం – నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గానికి గత నెల 27వ తేదీన పోలింగ్ జరిగింది.

DESK

BANDI

తెలంగాణాలో రంజాన్ మాసం కారణంగా 10వ తరగతి ప్రీఫైనల్ పరీక్షల సమయంలో మార్పు పూర్తిగా అసంమంజసమైనదని హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రంజాన్ మాసం కారణంగా 10వ తరగతి ప్రీఫైనల్ పరీక్షలు 12 గంటల 15 నిముషాల నుంచి 3 గంటల 15 నిముషాల వరకు నిర్వహించాలని తీసుకున్న నిర్ణయం సరైంది కాదని, అది ఉపాధ్యాయులు, విద్యార్థులు భోజనం చేసే సమయమని అన్నారు. ఆహారం తీసుకోకుండా విద్యార్థులు ఎలా పరీక్షలు రాస్తారని మంత్రి - ఎక్స్ వేదికగా తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

X

WOMEN

ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో లక్ష మందితో సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఆ సభలో అంగన్వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి తెలిపారు. అదే రోజున మహిళా సంఘాల ఆధ్వర్యంలో మొదటి విడతలో కొనుగోలు చేసిన 50 ఆర్టీసీ అద్దె బస్సులు ప్రారంభిస్తారు. 31 జిల్లాల్లో మహిళా సంఘాలతో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు బీపీసీఎల్, హెచ్పీసీఎల్, ఐఓసీఎల్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంటారు.

DESK

ACB

అవినీతి నిరోధక శాఖ – ACB ఈ ఏడాది ఫిబ్రవరిలో తెలంగాణాలో లంచాలకు సంబంధించి 17 కేసులు నమోదు చేసింది. వీటిలో 15 లంచాలు తీసుకుంటుండగా పట్టుబడిన కేసులు కాగా, మిగిలినవి ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన కేసులు. ఇద్దరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులస్తులతో సహా, 23 మంది అధికారులను ఈ కేసుల్లో అరెస్టు చేశారు. ACB అధికారులు లంచం తీసుకుంటుండగా పట్టుబడిన కేసుల్లో 7 లక్షల 60 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.

PN

**COUNTING**:

The counting of votes for the elections held for three MLC seats in the State will take place tomorrow. Polling was conducted on the 27th of last month for the Graduates' Constituency covering the erstwhile Medak, Nizamabad, Adilabad and Karimnagar districts as well as for the Teachers' Constituencies of Medak– Nizamabad– Adilabad–Karimnagar and the erstwhile Warangal– Khammam–Nalgonda districts. 05

DESK

**WOMEN**

On the 8th of this month, on the occasion of International Women's Day, a public meeting with one lakh women will be held at Parade Ground in Secunderabad. This was stated by Minister Seethakka. She also stated that the notification to fill Anganwadi posts will be released during the event. On the same day, 50 RTC rental buses purchased in the first phase under the supervision of women's associations will be launched. Additionally, agreements will be signed with BPCL, HPCL and IOCL companies for the establishment of petrol bunks in 31 districts in collaboration with women's associations. 08 DESK

**BHATTI**:

Sri Bhakta Ramadasu Jayanthi celebrations were held at LB Stadium in Hyderabad today. Deputy Chief Minister Bhatti Vikramarka attended the event as chief guest. He stated that the government is organizing the 392nd Bhakta Ramadasu Jayanthi celebrations on a large scale across the State. He announced that similar to the annual Tyagaraja Aradhana festival held in Thiruvaiyaru, Tamil Nadu, the Telangana government will now organize Bhakta Ramadasu Jayanthi celebrations every year with great prestige. He said that the State Government has decided to encourage theatre artists by organizing drama competitions across Telangana and awarding deserving artists. He also announced that Gaddar film awards will be presented from Ugadi this Year.

**A C B** :

The Anti Corruption Bureau (ACB) registered 17 cases related to bribery in Telangana in February. Out of the total cases, 15 pertain to trap cases while the remaining were related to disproportionate assets cases. A total of 23 officials, including two outsourcing employees were arrested. The ACB seized 7.60 lakh rupees cash in the trap cases. 04 T & U: 26 PN

**MONTH**:

The sacred Ramadan month for Muslims begins today. Last night, the sighting of the moon was confirmed and sirens were heard from the Mekkah Masjid signalling the start of fasting. Special arrangements have been made for Ramadan prayers in mosques across the State, including in Hyderabad. The atmosphere in the old city of Hyderabad is lively with celebrations. People were shopping around Charminar throughout last night. The Chief Minister Revanth Reddy and former Chief Minister KCR have extended their best wishes to the Muslim community. The government announced that Urdu-medium government and aided schools as well as Urdu diet colleges will conduct classes from 8 a.m. to 1:30 p.m. starting tomorrow during

the month. The government also permitted shops across the State to remain open 24 hours a day during Ramadan, from today until the 31st of this month. 11 DESK

**BANDI**:

Union Minister of State for Home Bandi Sanjay Kumar has termed as 'completely unreasonable' the change in the timings of Class 10 pre-final exams in Telangana in view of Ramzan. Telangana government's decision to conduct 10th pre-final exams from 12:15 PM to 3:15 PM in view of Ramzan is completely unreasonable. That is the time when students and teachers usually have their lunch. How can they be expected to write exams on an empty stomach?" he posted on 'X' today. 06

X

**G S I**:

In celebration of the 175th anniversary of the Geological Survey of India, a walkathon was held this morning at Sanjeevayya Children's Park in Hyderabad. The walkathon was organized to raise awareness about the contributions of the Geological Survey of India to the country's development. The GSI Southern Region Chief and Additional Director General, S.D. Patbhaje inaugurated the event. On this occasion, a souvenir was also launched and a stall was set up to exhibit various mineral samples extracted by GSI since 1851. 07 MSL

**UNION MINISTERS**

Union Civil Aviation Minister K Rammohan Naidu today said the centre is ready to develop another airport at Bhadradri Kothagudem, in Telangana, provided the land shown by the state government found feasible. Addressing the media conference along with Union Coal Mines minister G Kishan Reddy in Hyderabad, he said the Centre is ready to develop airports wherever feasible. He said developing airport is a key for all round development of various sectors like employment, tourism, education and manufacturing. He said the NDA government at the centre is committed for the development of Telangana. He further said efforts are on to develop Aerospace Manufacturing Hub in Telangana. Stating that it is his good fortune to give approvals to Develop Mamnoor airport, he requested the state government to handover the land as early as possible for further development Mamnoor airport.

**( SOUNDBYTE- RAMMOHAN NAIDU)**

Earlier Kishan Reddy thanked Prime Minister Narendra Modi behalf of the people of Telangana. He recalled that Prime Minister Narendra Modi assured to the UNESCO to provide air connectivity to Ramappa temple.

**( SOUNDBYTE- KISHAN REDDY)**

Armur Legislator, P Rakesh Reddy and PIB deputy Director Manas Krishnakant also present. Earlier, the Ministers released the budget special Yojana Magazine March edition on the occasion. 16 MSL

**TUNNEL**:

Efforts to remove silt at locations where the trapped persons were detected inside the partially collapsed SLBC tunnel have been intensified with an increased deployment of personnel and equipment. The damaged conveyor belt, which was impacted by the collapse, is expected to be repaired by tomorrow, an official said. Once restored, it will allow for easier removal of muck and debris from the tunnel. Chief Minister Revanth Reddy will visit the tunnel site this evening and hold a review meeting with officials on the rescue operation, official sources said. 07 DESK

**ANNIVERSARY**

On the occasion of birth anniversary of the late Duddilla Sripada Rao, former Speaker of the Unified Andhra Pradesh Legislative Assembly, Chief Minister Revanth Reddy paid a rich tribute to him today. In the Hyderabad Collectorate, Additional Collector Kadiravan Palani garlanded Sripada Rao's portrait as a mark of tribute. 04

DESK

**C M**:

Chief Minister Revanth Reddy alleged that former Chief Minister Chandrasekhar Rao was responsible for bringing the SLBC (Srisailam Left Bank Canal) to a State of collapse, which led to the deaths of eight people. Speaking at a public meeting in Wanaparthy, he stated that Palamuru suffered irreparable damage during the BRS regime. He also accused BRS and BJP leaders of spreading false propaganda against his government and urged people to reject their misinformation. Speaking on the occasion Deputy Chief Minister Bhatti Vikramarka announced that the election code would end tomorrow, after which welfare schemes would be implemented more aggressively. He stated that foundation ceremonies for Indiramma houses would soon be

conducted in every constituency. He also mentioned that development projects worth ₹2,200 crore were launched in a single day in the Wanaparthy constituency. Ministers Jupally Krishna Rao and Seethakka also addressed the gathering. On this occasion, the Chief Minister distributed sewing machines to women through the Minority Finance Corporation. Earlier, he laid the foundation stone for the development of the Sri Venkateshwara Swamy temple in Wanaparthy and presented silk garments to the deity.Additionally, foundation stones were laid for several development projects, including Wanaparthy GGH (Government General Hospital), Young India Integrated Residential School buildings, NIT Tower, JEPS Boys' School, Junior College buildings, a 30-bed hospital in Pebberu and Sri Rangapuram temple renovations, among other projects.

20 PTC-WNPRTY

**VICE-PRESIDENT**:

Vice President Jagdeep Dhankhad visited IIT Hyderabad in Kandi, Sangareddy district this afternoon. He interacted with faculty members and students about the progress of technical education.Speaking on the occasion, the Vice President emphasized that new innovations and research should contribute to the country's development. He shared insights on various aspects of innovation and research with the students. He highlighted that India, with its diverse languages and cultures, has historically excelled in intellectual pursuits.He also stated that due to the scientific research conducted by IITs, 200 million farmers are receiving direct financial support in their bank accounts. {**BYTE**} Governor Jishnu Dev Varma, IIT Chairman B.V. Mohan Reddy, IIT Director B.S. Murthy and Member of Parliament M. Raghunandan Rao among others, attended the event. Earlier, at Shamshabad Airport, Minister Ponnam Prabhakar welcomed the Vice President. 12 PTC-SR

## **H E A D L I N E S**

01. Vice President Jagdeep Dhankhad said new innovations and research should contribute to the country's development. He interacted with faculty members and students of IIT Hyderabad this afternoon.

02. Chief Minister Revanth Reddy alleged that former Chief Minister Chandra Shekar Rao is responsible for bringing the SLBC to a state of collapse which led to the death of eight people.

03. Union Civil Aviation Minister Ram Mohan Naidu said the centre is ready to develop airport at Bhadradri Kothagudem if the land provided by State Government found feasible.

04. The counting of votes for the elections held for three MLC seats in the State will take place tomorrow.